# పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా సభ్యులు



వరంగల్ (వాయిస్ టుడే) డిసెంబర్ 6: గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబ్కై లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. అర్షాద్ అన్సారీ, తండ్రి పేరు అన్సారీ ఆహ్మద్, వయస్సు 34, షేహవాజ్‌పూర్, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. షాఖీర్‌ఖాన్ ఆలియాస్ బోలెఖాన్, తండ్రి పేరు నవాబ్ ఖాన్, వయస్సు 28, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 3. హిమాన్షు బిగాం చండ్ జాన్వర్, తండ్రిపేరు బిగాం చండ్, వయస్సు 30, మోటల గ్రామం, తాలుకా, బుల్దనా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా.

ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల వివరాలు: మహమ్మద్ నవాబ్ హసన్, తండ్రి పేరు జకీర్ అలీ, వయస్సు 39, కక్రలా గ్రామం, బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. అక్షయ్ గజానన్ అంబోర్, తండ్రి పేరు గజానన్, వయస్సు 24, సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా, మహరాష్ట్ర. 3. సాగర్ భాస్కర్ గోర్, తండ్రి భాస్కర్ గోర్, వయస్సు 32, పున్కె మోటాల గ్రామం, బుల్దానా జిల్లా, మహరాష్ట్ర. 4.సాజిద్ ఖాన్, తండ్రిపేరు జకీర్ అలీ ఖాన్, వయస్సు 35, కక్రలా గ్రామం, బడాయు జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుర్తించబడ్డారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితుల కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడ్కైన హిమాష్ను డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు.

అనంతరం మిగితా అరుగురు నిందితులో పంట పోలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకోని అక్కడ వున్న కిటీకిని నిందితులు తోలగించి బ్యాంక్ లోనికి చోబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు.చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకోని నిందితులు చోరీ సోత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు.

ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్ ,రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి,బాలాజీ వరప్రసాద్, శివకుమార్,రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహేందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



## కాంగ్రెస్ పాలనతో బీఆర్ఎస్ నేతలకు మతిభ్రమించింది

**అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే ఆరోపణలు,విమర్శలు**

**ఎమ్మెల్యే కల్వకుంట్ల గొప్పలు చెప్పుకోవడం తప్పితే ఏమీ లేదు**

**మెట్‌పల్లి కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్**

మెట్ పల్లి : ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ను కాదని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అనవసరపు ఆరోపణలు,విమర్శలు చేస్తున్నారని మెట్ పల్లి కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ అన్నారు. వారు మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఈ ఒక్క సంవత్సరంలోనే 830 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ రూపంలో అందజేసిందని అన్నారు.

కానీ ఇవన్నీ తెలియని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి మతిమరుపు ఎక్కువని, ఈ మతిమరుపుకి వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 2009 నుండి తన తండ్రి కోరుట్ల శాసనసభ్యులుగా ఉన్న ఆ తర్వాత ఆయన ఎమ్మెల్యే ఇప్పటివరకు ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వంను విమర్శించడమే పనిగా పెట్టుకుని అబద్దాలతో అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. పశు వైద్య కళాశాల స్థాపించి ఉమ్మడి రాష్ట్రంలోని ఎందరో విద్యార్థులకు విద్యను అందించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రత్నాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిందని అందుకు నిదర్శనమే శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల అని అన్నారు. అంతకుముందు కోరుట్లకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తే అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆ తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి తరలించుకుని పోయి హైదరాబాదులో పెట్టి ఆస్తులు కూడబెట్టుకున్నారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట గ్రామంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో నిజాం ఫ్యాక్టరీని స్థాపించిందని సక్రమంగా నడిచి రైతులకు లాభాలు అర్జించి పెడుతున్నటువంటి ఫ్యాక్టరీని అప్పటి ఎమ్మెల్యే తన స్వార్థం కోసం కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీలు నడవకుండా చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబాన్నిదని అన్నారు. వారి కుటుంబం వేలకోట్ల అక్రమ సంపాదన చేశారని కృష్ణారావు విమర్శించారు. అక్రమ సంపాదనలో కల్వకుంట్ల కుటుంబం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఇప్పటికైనా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు పొన్నాల ఎల్లేష్,బుర్ర మహేందర్ గౌడ్,జాకీర్ హుస్సేన్, శ్రీధర్, ప్రసాద్, జలేష్ పాల్గొన్నారు.




## అగ్రికల్చర్ ఎమ్మెస్సీలో మెట్పల్లి విద్యార్థి వర్షకు బంగారు పతకాలు

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఏలేటి నరేందర్ రెడ్డి-వందనల కూతురు వర్ష రెడ్డికి అగ్రికల్చర్ ఎమ్మెస్సీలో రెండు బంగారు పతకాలు వచ్చాయి. ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్లో ఉన్న వ్యవసాయ సాంకేతిక పరిశోధనా సంస్థలో ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చదివిన వర్షా రెడ్డి అత్యున్నత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలను సాధించింది. గురువారం భువనేశ్వర్లోని వ్యవసాయ సాంకేతిక పరిశోధనా స్థానంలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై ప్రారంభ ఉపన్యాసం చేసిన అనంతరం రాష్ట్ర గవర్నర్ రఘువర్ దాసు,ఒరిస్సా ఉప ముఖ్యమంత్రి వర్ధన్ సింగ్, వైస్ ఛాన్సలర్ ప్రభాత్ కుమార్ల చేతులమీదుగా వర్షా రెడ్డి బంగారు పతకాలు అందుకున్నారు. విద్యార్థిని వర్షరెడ్డి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కోరుట్ల ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ హైదరాబాద్లోని చైతన్య కళాశాలలో, అగ్రికల్చర్ బీఎస్సీ హైదరాబాద్ రాజేంద్రనగర్లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో చదివిన వర్షారెడ్డి పీజీ ఎంట్రెన్స్లో ఆల్ ఇండియా 44వ ర్యాంక్ సాధించి భువనేశ్వర్లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సీటు సంపాదించింది. ప్రస్తుతం పీహెచ్ డి కోసం రాసిన ఎంట్రెన్స్లో తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించినట్లు వర్షా రెడ్డి తల్లిదండ్రులు నరేందర్ రెడ్డి, వందనలు తెలిపారు. కాగా గోల్డ్ మెడల్ అందుకున్న వర్షరెడ్డి ని పలువురు అభినందించారు.


## సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి డివిజన్ కోశాధికారిగా ప్రభాకర్ రావు



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ కోశాధికారిగా మెట్ పల్లి పట్టణానికి చెందిన వెల్మల ప్రభాకర్ రావు కు రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ నియామక ఉత్తర్వులు అందజేశారు. మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్ష,కార్య దర్శుల సిఫార్సు మేరకు అసోసియేషన్లో అంకిత సేవలు అందిస్తున్న ప్రభాకర్ రావు ను డివిజన్ కోశాధికారి గా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్ ను,డివిజన్ కోశాధికారి గా నియమితులైన ప్రభాకర్ రావు ను మెట్పల్లి డివిజన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల సర్వే,ఆన్లైన్ డేటాలను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే మరియు ఆన్లైన్ డేటా ఎంట్రీ లను తీరును శుక్రవారం రోజు రామన్నపేట, వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల జరుగుతున్న తీరును స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయము నందు సర్వే ఆన్లైన్ డేటా సర్వే తదితర వివరాలను సంబంధిత ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ డేటా ఎంట్రీ నమోదుపై తగిన సూచనలు చేశారు. ఆన్లైన్ డేటా వార్డుల వారీగా నమోదు చేయటం పై సంతృప్తి వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో, ఎం పి ఓ పంచాయతి కార్యదర్శులు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు నివాళులర్పించిన బిజెపి నాయకులు

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల్ పట్టణంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్.బోగ శ్రావణి.. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,మాజీ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,పవన్ సింగ్, గదాసు రాజేందర్,వినీత్ గౌడ్, తరాల మహేష్,మంచే రాజేష్, దూలూరి వంశీ,రవితేజ,మామిడాల రాజగోపాల్,కుర్మా రమేష్, కవిత,విష్ణు,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలీ



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాట్లాడుతూ................. ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,మొగిలి రాజేందర్,రాజు,కోరే రాజు కుమార్, శ్రీలోక్, సమీర్ సర్కార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యోగా చేయండి.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి

**- భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యోగా తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,తో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో యోగ చాలా ముఖ్యమైందని తెలిపారు.జీవితంలో సాధించాలంటే మొదట ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగా వల్ల మానసిక పరిపక్వతతో పాటు శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ యోగా అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులకు యోగ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠ్యాంశాలలో కూడా యోగ యొక్క ప్రాముఖ్యత గురించి పొందుపరచాలన్నారు. యోగా వలన మెదడుకు ఆక్సిజన్ సంపూర్ణంగా అందుతుందన్నారు. ఉద్యోగంలో పని ఒత్తిడి తగ్గించుకోవాలంటే యోగా వలన ఒత్తిడిని తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజేయ, యోగ మాస్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలో టిజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించడం జరిగింది. సజావుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల కూడా సూచనలు చేశారు. పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఏసిపి రవికిరణ్ రెడ్డి, పిల్ల ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ,రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**స్వాతంత్ర సమరయోధుడు,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భువనగిరి మార్కెట్ ఆఫీస్ లో మార్కెట్ చైర్మన్ రేణుక బాబు రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ లు పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు.**

**- భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి)**